

**IRCC నిధులతో సేవలు అందుకుంటున్న తల్లిదండ్రుల కోసం.**

**కొత్తగా వచ్చిన పిల్లల సంరక్షణ గురించి పూర్తి పరిచయం (సిఎన్‌సి)**

***స్వాగతం! మా CNC ప్రోగ్రాము కెనడాకు కొత్తగా వచ్చిన పిల్లలు మరియు వారి కుటుంబాలు ఐఆర్‌సిసి-నిధులతో సమకూరే సేవలను వారు పొందేటప్పుడు మద్దతు ఇవ్వడానికి రూపొందించబడింది. IRCC మేము మీకు సహాయపడటానికి ఇక్కడ ఉన్నాము.***

***ఇది మీకు మరియు మీ కుటుంబానికి అపారమైన మార్పు సమయం అని మాకు తెలుసు. మా లక్ష్యం మీ కుటుంబం కెనడాలో స్థిరపడుతుంది కాబట్టి, మీ బిడ్డ అభివృద్ధికి మద్దతు ఇస్తూ మరియు వారిలో విశ్వాసాన్ని పెంచుతూ వారి స్వాగతించబడినట్లు, సురక్షితంగా మరియు భద్రంగా ఉన్నట్లు అనుభూతి చెందేలా చేయడం మా లక్ష్యం.***

**ఒక బిడ్ CNC సి కార్యక్రమంలో ఉన్నప్పుడు, తల్లిదండ్రులు ఎల్లవేళలలో పరిసర ప్రాంతాలలో (సైట్లో) తప్పక అందుబాటులో ఉండాలి.**

## మీ పిల్లల భద్రత కంటే ముఖ్యమైనది ఏదీ లేదు !

మా సిబ్బంది అర్హత మరియు పూర్ అనుభవంగలవారు అని మీకు మేము హామీ ఇవ్వగలము.

- మా సిబ్బంది నేపథ్య / నేరారోపణలు తనిఖీలను మరియు ప్రథమ చికిత్స శిక్షణ పొందిన వారై ఉంటారు.
- మేము CNC నిబంధనలను అనుసరిస్తాము, మరియు మేము ఆరోగ్య మరియు భద్రతా ప్రమాణాలను సంతృప్తిపరుస్తున్నామని రూఢీ పరచుకోవడానికి పర్యవేక్షించబడతాము.
- పిల్లలందరూ గౌరవంతో సమానంగా చూడబడుతున్నారని రూఢీ పరచుకోవడానికి మాకు ఒక ప్రవర్తనా నిర్వహణ పాలసీ ఉంది. సిబ్బంది తప్పక సానుకూల మార్గాలలోనే ప్రవర్తనను పెంపొందించాలి. పిల్లలను శారీరకంగా శిక్షించడం లేక వారితో కటువుగా మాట్లాడటం అనుమతించబడదు; అదేవిధంగా నిర్లక్ష్యం లేక పర్యవేక్షణ లేకుండా వదిలివేయడానికి అనుమతి లేదు.
- పిల్లలకి హాని కలిగించిన లేదా నిర్లక్ష్యం చేయబడిన ఏదైనా పరిస్థితిని తగిన అధికారులకు రిపోర్టుచేసే బాధ్యత సిబ్బంది యొక్క వృత్తిపరమైన మరియు చట్టపరమైన బాధ్యత.

మీకు మరింత తెలుసుకోవాలని ఆసక్తి ఉంటే, మా ప్రవర్తన నిర్వహణ పాలసీ లేక అనుమానాస్పద బిడ్డ పట్ల దుర్వహారం/నిర్లక్షం పాలసీ యొక్క కాపీ కోసం అడగడానికి సంకోచించకండి.

## CNC నుండి మీరు ఏమి ఆశించవచ్చు?

కెనడాలో సమూహంలో పిల్లల కోసం మేము శ్రద్ధ వహిస్తున్న విధానం మీ దేశంలో కన్నా భిన్నంగా ఉండవచ్చు. మీకు మా యొక్క క్రమశిక్షణ, ఆహారం, భాష, విద్య లేదా నిత్యకృత్యాలను గురించి ప్రశ్నలు ఉంటే, దయచేసి అడగండి. పిల్లలు అటల ద్వారా నేర్చుకుంటారని పరిశోధనలు చూపిస్తున్నాయి, కాబట్టి పిల్లల అభిలాషల, వయస్సు, సామర్ధ్యాలు మరియు సంస్కృతులకు అనుగుణంగా సిబ్బంది విద్య, ఆటలతో నేర్చుకునే కార్యకలాపాలను ప్లాను చేస్తారు. మీ బిడ్డ ఇతర పిల్లలతో సామాజీకరణను అభ్యసిస్తుంది మరియు వారిని స్కూలుకు సంసిద్ధం చేసే నైపుణ్యాలను పెంపొందించుకుంటుంది.

### మీ పిల్లల CNC లో సర్దుబాటు కావాటానికి మీరు ఎలా సహాయపడగలరు?

మీ పిల్లల CNC ప్రారంభించటం గురించి భయపడటం మామూలే. మొదట మీ పిల్లలు కన్నీళ్లు పెట్టడం, మిమ్మల్ని పట్టుకోవడం లేదా ఇతర ప్రవర్తనలను ప్రదర్శిస్తారు. ఈ మార్పును సులభతరం చేయడానికి సిబ్బంది మీతో కలిసి పనిచేస్తారు.

మీ బిడ్డ భయాలను తగ్గించడంలో మీరు ఎలా సహాయపడగలరు అనే విషయాలను తెలుసుకోవడానికి, వెల్‌కల్ టు *CNC*: ఏ పెరెంట్ గైడ్ టు సక్సెస్‌ఫుల్ సపరేషన్ కాపీ కోసం అడగండి.

## తల్లిదండ్రుల మరియు సిబ్బంది మధ్య పరస్పర సంభాషణ ముఖ్యమైనది!

మీరు మా CNC సిబ్బందితో పరిచయం మరియు మీ పిల్లల గురించి సమాచారాన్ని మాతో పంచుకోమని ప్రోత్సహించడం జరుగుతుంది. మనం కలిసి పని చేసినప్పుడే, మీ పిల్లలకు మద్దతు మరియు సురక్షిత అందించగలము.


*Funded by: Immigration, Refugees and Citizenship Canada / Financé par : Immigration, Réfugiés et Citoyenneté Canada*

**దయచేసి మీరు మా సిబ్బందికి క్రింది విషయలను ఖచ్చితంగా తెలుపగలరు:**

- అలెర్జీలు లేదా ఆహార పరిమితులు;
- అనారోగ్యం లేదా మీ బిడ్డ తీసుకుంటున్న ఔషధం (దయచేసి గమనిక: ఔషధం ప్రాణహాని పరిస్థితుల్లో మాత్రమే ఇవ్వబడుతుంది మరియు ఔషధాలు మీ పిల్లల వద్ద కానీ లేదా వారి బ్యాగ్ లో వదిలి వెళ్ళవద్దు);
- ప్రత్యేక అవసరాలు లేదా సవాళ్లను సమకూర్చడంలో సిబ్బంది మీకు సహాయం చేయగలరు.

**వీటిని కూడా సిబ్బందికి చెప్పడం ఉపయోగకరం:**

- మీ పిల్లల యొక్క కునుకు లేదా ఆహారా ఆహార షెడ్యూల్;
- మీ పిల్లల ఆసక్తులు మరియు ఇష్టమైన ఆహారాలు;
- మీ బిడ్డతో సంభాషించడానికి ఉపయోగపడగల పదాలు;
- కుటుంబం మరియు తోబుట్టువుల గురించి సమాచారం ఇవ్వండి (లేదా కుటుంబ ఫోటో తీసుకురావడం);
- మరియు మీరు మీ పిల్లల కోసం శ్రద్ధ వహించే ప్రత్యేక మార్గాలు మరియు మీరు CNC నుండి ఏమి ఆశించు చున్నారు.

**గుర్తుంచుకోవలసిన ఇతర విషయాలు:**

- మీ పిల్లల భద్రత కోసం, సేవలను నమోదు చేసుకున్న తల్లిదండ్రులు మాత్రమే వారి పిల్లలను వదిలేయడం, మరియు వారే పిల్లలను తీసుకొని వెళ్ళ గలరు.
- మీరు పిల్లలను వదలి వెళ్ళేటప్పుడు మరియు తీసుకుని వెళ్ళే ముందు, తప్పనిసరిగా ఎల్లప్పుడూ సైన్ ఇన్ మరియు ఔట్ చేయాలి.
- మీ బిడ్డను వాతావరణం మరియు కార్యక్రమాల కోసం సరితూగే దుస్తులతో తీసుకునిరాగలరు. మీ బిడ్ ధరించు దుస్తులపై మీకు సందేహం ఉంటే మా సిబ్బందిని సంప్రదించండి.
- వారి క్రమపద్ధతిని కొనసాగించడానికి మరియు పాఠశాల కోసం వారిని సిద్ధం చేయడానికి మీ బిడ్డను క్రమం తప్పకుండా తీసుకురావడం చాలా ముఖ్యం.
- మీ బిడ్ అనారోగ్యంతో ఉంటే, అనారోగ్యం వ్యాప్తి నిరోధించడానికి వారిని ఇంటిలో ఉంచుకోండి. జ్వరం లేదా అతిసారం ఉన్న పిల్లలు CNC కి తిరిగి రావడానికి ముందుగా 24 గంటలపాటు లక్షణం లేనిదిగా ఉండాలి.

## మా CNC కార్యక్రమం పూర్తి పరిచయం

**సంరక్షకుని పేర్లు:** ______________________
Caregiver's Name / Nom du dispensateur de soins

**CNC సి.ఎస్.సి గంటలు:** ______________________
CNC Hours / Heures de garde d'enfant

| | అవును Yes / Oui | కాదు, లేదు Non / Non |
|---|---|---|
| రోగనిరోధకత మందులు అవసరం<br>Immunization required / L'enfant doit avoir été vacciné | ○ | ○ |
| మేము చిరుతిళ్లు (స్నాక్స్) అందిస్తాము<br>We provide snacks / Nous fournissons des collations | ○ | ○ |
| మీ పిల్లల (చైల్డ్) యొక్క మధ్యాహ్న భోజనం/ స్నాక్స్ తీసుకువస్తారు<br>Bring food for your child's lunch/snack / Apportez le déjeuner/la collation de votre enfant | ○ | ○ |
| మీరు మీ బిడ్డ మధ్యాహ్నం భోజనం వద్ద శ్రద్ధ వహిస్తారు<br>You care for your child at lunch / Vous prenez soin de votre enfant au déjeuner | ○ | ○ |
| మా వద్ద కునుకు సమయం(నాప్ టైం) ఉంది<br>We have a naptime / Notre programme prévoit une sieste | ○ | ○ |

| | అవును Yes / Oui | కాదు, లేదు Non / Non |
|---|---|---|
| సౌకర్యం అందించే బొమ్మ తీసుక రాగలరు<br>Bring a comfort toy / Apportez un jouet réconfortant | ○ | ○ |
| అదనపు బట్టలు తీసుక రాగలరు<br>Bring extra clothes / Apportez des vêtements supplémentaires | ○ | ○ |
| ఇంటో (ఇండోర్) వేసుకునే బూట్లు తీసుక రాగలరు<br>Bring indoor shoes / Apporter des chaussures d'intérieur | ○ | ○ |
| ఒక దుప్పటి (అవసరమైతే) తీసుక రాగలరు<br>Bring a blanket (if needed) / Apportez une couverture (si nécessaire) | ○ | ○ |
| డైపర్లు (diapers) (అవసరమైతే) తీసుక రాగలరు<br>Bring diapers (if needed) / Apportez des couches (si nécessaire) | ○ | ○ |

సపోర్టింగ్ ది కేర్ అండ్ సెటిల్మెంట్ ఆఫ్ యంగ్ ఇమిగ్రెంట్ చిల్డ్రన్

CMAS

మరింత తల్లిదండ్రుల సమాచారం కొరకు దయచేసి మా వెబ్ సైట్ ను సందర్శించండి:
*www.cmascanada.ca*

Care for Newcomer Children


*Funded by: Immigration, Refugees and Citizenship Canada / Financé par : Immigration, Réfugiés et Citoyenneté Canada*